
# అల్లరి

ALLARI

1. మహాత్మా గాంధీ ఎక్కడ జన్మించారు?
2. వార్ధా ఆశ్రమం ఎక్కడ ఉన్నది?
3. గాంధీజీని తొలిసారిగా 'మహాత్మా' అని పిలిచింది ఎవరు?

## రంగులేయండి



చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.



You know New York, you need New York, you know you need unique New York

## ఆ పదమేంటి?



ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

| | | | | |
|---|---|---|---|---|
| P | | C | | K |
| C | E | | O | A |


## నిజాయతీ

గాంధీజీ బడిలో చదువుకుంటున్న రోజులవి. వాళ్ల బడికి ఒకరోజు స్కూళ్ల ఇన్‌స్పెక్టర్ తనిఖీ కోసం వచ్చాడు. ఆయన ఐదు ఆంగ్ల పదాలను చెప్పి, పిల్లలందరినీ చూడకుండా రాయమన్నాడు. గాంధీజీ తరగతిలో పిల్లలంతా.. ఆ ఐదు పదాలను తప్పులు లేకుండా రాశారు. అయితే, గాంధీజీకి వాటిలో ఒక పదానికి స్పెల్లింగ్ గుర్తురాలేదు. దాంతో ఆయన కొంచెం గాబరాపడ్డాడు. గాంధీజీ కంగారు గమనించిన ప్రధానోపాధ్యాయుడు.. 'పక్కనున్న పిల్లవాడి పలక మీద చూసి రాసుకో!' అంటూ గాంధీకి సైగ చేశాడు. అయితే, గాంధీజీ దానిని పట్టించుకోలేదు. చివరిగా ఇన్‌స్పెక్టర్ అందరి పలకలనూ తనిఖీ చేశాడు. అందరు పిల్లలు ఐదు పదాలు సరిగా రాస్తే.. గాంధీజీ మాత్రం నాలుగు పదాలే తప్పులు లేకుండా రాయగలిగాడు. దాంతో ఆ ఇన్‌స్పెక్టర్ కొంచెం అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆయన వెళ్లిపోయాక.. ప్రధానోపాధ్యాయుడు గాంధీజీని దగ్గరికి పిలిచాడు. ''క్లాసులో అందరికీ అన్ని పదాలకు స్పెల్లింగ్ రాదు. ఒకరికి తెలియని పదాన్ని, ఇంకొకరి పలక మీద చూసి రాశారు. నీకు కూడా నీ పక్కనున్న పిల్లవాడి పలక మీద చూసి రాయమని చెప్పానుగా! అది కూడా చేయలేక పోయావా!?'' అంటూ కోపగించుకున్నాడు. దీంతో తరగతిలో మిగిలిన పిల్లలంతా గొల్లున నవ్వారు. బడి అయిపోగానే గాంధీజీ ఇంటికి వెళ్లాడు. తనను ప్రధానోపాధ్యాయుడు మందలించినందుకు ఆయనకేమీ బాధ లేదు. కానీ, పక్కనున్న పిల్లవాడి పలకను చూసి రాయమని చెప్పడమే ఆయనకు ఎక్కువ బాధ కలిగించింది. తానేమీ తప్పు చేయలేదనీ, తాను నిజాయతీగా చేసిన పనే సరైందని సంతోషించాడు కూడా.

కథ



## పెద్దల మాట



నవ్వడం, నవ్వించడం అలవాటైతే.. జీవితంలోని ఒడుదొడుకులు నిన్నేమీ చెయ్యలేవు.
- మహాత్మా గాంధీ

## చిట్టి హ్యాండ్స్





కె. అతిరథ్ రెడ్డి
5వ తరగతి.

## తేడాలు కనిపెట్టండి



ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

## పదసృష్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Examination**

Ex : Nation

జవాబులు : క్విజ్ : 1. పోర్‌బందర్ (గుజరాత్), 2. మహారాష్ట్ర, 3. రవీంద్రనాథ్ ఠాగూర్ ఆ పదమేంటి? PEACOCK

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com



వావిలాల ప్రాథమికోన్నత పాఠశాలలో ఎఫ్ఆర్ఎస్ ఆప్‌లో ట్యాబ్ ద్వారా విద్యార్థుల హాజరును ఆన్‌లైన్‌లో తీసుకుంటున్న ఉపాధ్యాయురాలు

# ఫేస్‌తో అటెండెన్స్

- ఇక పక్కాగా హాజరు లెక్క
- అందుబాటులోకి ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టం యాప్
- ఇందులోనే విద్యార్థుల హాజరు నమోదు
- ఒక్క క్లిక్‌తో ఆన్‌లైన్‌లో వివరాలు

DSE-FRS Attendance App

*రాజు ఎస్సార్.. విఘ్నేశ్ ప్రజెంట్ సార్.. కుమార్ రాలేదు సార్.. ఇక నుంచి పాఠశాలలో ఉపాధ్యాయులు ఇలా హాజరు తీసుకోవాల్సిన అవసరం లేదు. పాఠశాలకు హాజరైన విద్యార్థి లెక్క ఇక నుంచి పక్కాగా ఉండనున్నది. విద్యార్థి ముఖం కనిపిస్తేనే ఆ రోజు ఆ విద్యార్థి పాఠశాలకు హాజరైనట్టు. ఉపాధ్యాయుడు సెల్‌ఫోన్‌లో గానీ, ట్యాబ్‌లో గానీ ఒక్క క్లిక్ చేస్తే చాలు ఒక్కసారిగా పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్యతో ఆన్‌లైన్‌లో హాజరు వివరాలు నమోదవుతాయి. ఇందుకోసమై ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టం' యాప్‌ను రూపొందించింది. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించే ప్రతి సంక్షేమ సౌకర్యాలకు ఈ ఆన్‌లైన్ వివరాలే ఆధారం కానున్నాయి.*

- నెల్లికుదురు, అక్టోబర్ 1

నెల్లికుదురు, అక్టోబర్ 1 : ప్రతి రోజూ పాఠశాలల్లో క్లాస్ టీచర్ తరగతిలో నంబర్ వన్ ఎస్సార్.. నంబర్ 2 ఎస్సార్.. నంబర్ త్రీ ఆబ్సెంట్ సార్ అంటూ ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లో హాజరు తీసుకోవాల్సిన పరిస్థితి ఇప్పటివరకు నడుస్తున్నది. ఆ హాజరు రిజిస్టర్‌లో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగానే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, రాగిజావ తదితర వాటిని అందిస్తున్నారు. ఈ విద్యార్థుల సంఖ్య ఆధారంగానే వంట ఏజెన్సీ వాళ్లకు మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్యను తెలుసుకునేందుకు గతంలో విద్యార్థులకు బయోమెట్రిక్‌ను అమలుచేశారు. అయితే బయోమెట్రిక్ వేసేందుకు ఎక్కువ సమయం వృథా అవుతున్నది. దీంతో కొవిడ్ ముందునుంచే తాత్కాలికంగా నిలిపివేశారు. కొన్నిచోట్ల పాఠశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య తక్కువైనప్పటికీ ఎక్కువ సంఖ్యలో హాజరైనట్లు మాన్యువల్‌గా చూపుతున్నారని, దీంతో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపులో అవకతవకలు చోటుచేసుకుంటాయని ఉన్నత అధికారులు గుర్తించారు. రానున్న రోజుల్లో మరింత సులభతరం చేసి పేపర్‌లెస్ మధ్యాహ్న భోజన చెల్లింపులను కూడా దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా ఫేస్ రికగ్నైజ్డ్ సిస్టం(ఎఫ్ఆర్ఎస్) యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌తో విద్యార్థులను తరగతి వారీగా ఒకేసారి అందరు విద్యార్థులు వచ్చేలా యాప్ ద్వారా ఫొటో తీయడంతో ఆన్‌లైన్ హాజరు నమోదవుతుంది. ప్రస్తుతం ఈ యాప్ ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ జిల్లావ్యాపంగా కొనసాగుతున్నది.

### రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

*జిల్లావ్యాప్తంగా 788 పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో ఆన్‌లైన్ ద్వారా విద్యార్థుల హాజరు వేయాలి. జిల్లాలో గవర్నమెంట్, లోకల్ బాడీ మేనేజ్‌మెంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వారి సెల్‌ఫోన్లోను, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారికి ప్రభుత్వం ద్వారా మంజూరైన ట్యాబ్‌ల్లో లేదా మొబైల్‌లో ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి. సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే ప్రధానోపాధ్యాయుడు క్షేత్రస్థాయిలో సీఆర్పీల ద్వారా సమస్యను ఎమ్మార్సీలోని మండల ఎంఐఎస్ కో-ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్ దృష్టికి తీసుకెళ్లాలి. అక్కడ పరిష్కారం కాకపోతే ఎంఐఎస్ ద్వారా డీఈవో కార్యాలయంలోని ఏఎస్‌వో సరిచేస్తారు.*

- పి.రామారావు, డీఈవో, మహబూబాబాద్



### ఆన్‌లైన్‌లో అటెండెన్స్ ఇలా..

స్టూడెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్టూడెంట్ అటెండెన్స్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ కెమెరాను అడ్డుగా ఉంచి తరగతిలోని అందరు విద్యార్థులు కనిపించేలా చూసి వన్ మినిట్‌లో కెమెరా బటన్‌పై క్లిక్ చేయాలి. దీంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, హాజరు ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ఇంతకుముందు రిజిస్ట్రేషన్ అయి ఉండి యాప్‌లో కెమెరా ఓపెన్ చేసినప్పుడు అందుబాటులో ఉన్న విద్యార్థులను మాత్రమే ఆ రోజు పాఠశాలకు వచ్చినట్లు యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేస్తుంది.



జిల్లా ప్లానింగ్ ఎంఐఎస్ బృందం ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో విద్యార్థుల నమోదును పరిశీలిస్తు సూచనలిస్తున్న ఏఎస్‌వో సంతోష్

### మానుకోటలో 788 పాఠశాలల్లో..

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మొత్తం 788 పాఠశాలల్లో ఎఫ్ఆర్ఎస్ యాప్ డౌన్‌లోడ్, విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నది. దంతాలపల్లి మండలంలో 25 పాఠశాలలు 1950 మంది విద్యార్థులు, కొత్తగూడ మండలంలో 38 పాఠశాలల్లో 1319 మంది విద్యార్థులు, ఇనుగుర్తిలో 27 పాఠశాలల్లో 1181 మంది విద్యార్థులు, కేసముద్రంలో 60 పాఠశాలల్లో 2981 మంది విద్యార్థులు, పెద్దవంగరలో 29 పాఠశాలల్లో 1472 మంది విద్యార్థులు, నర్సింహులపేటలో 42 పాఠశాలల్లో 2081 మంది విద్యార్థులు, చిన్నగూడురులో 12 పాఠశాలల్లో 837 మంది విద్యార్థులు, తొర్రూరులో 49 పాఠశాలల్లో 3809 మంది విద్యార్థులు, సీరోలులో 24 పాఠశాలల్లో 1488మంది విద్యార్థులు, గూడూరులో 56 పాఠశాలల్లో 3000 మంది విద్యార్థులు, మరిపెడలో 65 పాఠశాలల్లో 3584 మంది విద్యార్థులు, నెల్లికుదురులో 45 పాఠశాలల్లో 2933 మంది విద్యార్థులు, డోర్నకల్‌లో 41 పాఠశాలల్లో 2771 మంది విద్యార్థులు, గార్లలో 49 పాఠశాలల్లో 1535 మంది విద్యార్థులు, మహబూబాబాద్‌లో 94 పాఠశాలల్లో 6010 మంది విద్యార్థులు, కురవిలో 53 పాఠశాలల్లో 3336 మంది విద్యార్థులు, గంగారంలో 22 పాఠశాలల్లో 511 మంది విద్యార్థులు, బయ్యారంలో 57 పాఠశాలల్లో 225 మంది కలిపి మొత్తం 43,456 మంది విద్యార్థులున్నారు.



వావిలాల పాఠశాలలో ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో విద్యార్థిని రిజిస్ట్రేషన్ చేస్తున్న హెచ్‌ఎం శ్రీధర్

### విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా..

- డీఈవో కార్యాలయం ద్వారా వచ్చిన లింక్‌పై క్లిక్ చేసి లేదా ప్లేస్టోర్ నుంచి డీఎస్ఈ-ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను హెచ్‌ఎం తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- యాప్‌ను ఓపెన్ చేయాలి. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ అడుగుతుంది.
- యూజర్ ఐడీ వద్ద స్కూల్ డైస్ కోడ్, పాస్‌వర్డ్ వద్ద school@123 ఎంటర్ చేసి లాగిన్‌పై క్లిక్ చేయాలి.
- 1) స్టూడెంట్ రిజిస్ట్రేషన్ 2) స్టూడెంట్ అటెండెన్స్ 3) డిటైల్డ్ రిపోర్ట్ అని మూడు ఆప్షన్లు కనిపిస్తాయి.
- స్టూడెంట్ రిజిస్ట్రేషన్‌పై క్లిక్ చేస్తే మీ స్కూల్‌లోని తరగతిలో ఉన్న విద్యార్థుల మొత్తం సంఖ్య బ్లూ కలర్‌లో కనిపిస్తుంది.
- తరగతి టోటల్ విద్యార్థుల సంఖ్యపై క్లిక్ చేయాలి. ఆ తరగతిలోని విద్యార్థుల పేరు, ఐడీ కనిపిస్తాయి.
- స్టూడెంట్ రిజిస్ట్రేషన్ కోసం ఆ విద్యార్థి పేరుపై క్లిక్ చేస్తే కెమెరా ఓపెన్ అవుతుంది. ఆ విద్యార్థి ఫేస్‌ను మొబైల్ కెమెరా సర్కిల్‌లో ఉంచి స్టూడెంట్ ఫేస్‌పై గ్రీన్ సర్కిల్ లోపల క్లిక్ చేసి సబ్‌మిట్ చేయాలి.
- ఆ తర్వాత సింక్ బటన్‌పై క్లిక్ చేయాలి. దీంతో స్టూడెంట్ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. స్టూడెంట్ లిస్ట్ స్క్రీన్‌లో గ్రీన్ టిక్ మార్క్ చేయబడి ఉంటుంది. ఇలా తరగతి వారీగా అందరు విద్యార్థులను రిజిస్ట్రేషన్ చేయాలి.



- 18-35 వయసు గల వారికి శిక్షణ
- 22 మంది నిపుణులతో తరగతుల నిర్వహణ
- 260 మంది నుంచి 40 మంది సెలక్ట్
- హాజరు కానున్న ఐకోమస్ ప్రతినిధి వాసుపోశ్యానంద

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటేలా

- నేటి నుంచి 13 వరకు యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాం

**చరిత్ర, వారసత్వ కట్టడాలు, వాస్తు శిల్పులు, ఇంజినీరింగ్, నిర్మాణ సాంకేతికపై అవగాహన పెంచడానికి యునెస్కో 'వరల్డ్ హెరిటేజ్ వలంటీర్'ను 2008లో ప్రారంభించింది. ఇందులో భాగంగా పాలంపేట గ్రామంలోని రామప్ప ఆలయంలో ఐకోమస్, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, భారత పురావస్తు, తెలంగాణ పర్యాటక శాఖ, ఇంటాక్ ఆధ్వర్యంలో నేటి నుంచి 13వ తేదీ వరకు వలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రపంచంలోని ఆయా రంగాలకు చెందిన 18-35 సంవత్సరాల వారి నుంచి 260 ఎంట్రీలను ఆహ్వానించి 40 మందిని ఎంపిక చేశారు. వీరికి శిక్షణ ఇచ్చి యునెస్కో గుర్తింపు పొందిన కట్టడాలపై ప్రపంచవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఐకోమస్ ప్రతినిధి వాసు పోశ్యానంద హాజరు కానున్నారు.** - వెంకటాపూర్, అక్టోబర్ 1

మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ ప్రోగ్రాంను నేటి నుంచి 13వ తేదీ వరకు 12 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రామప్ప కట్టడం, దాని నిర్మాణశైలి, వాడిన వస్తువులు, అప్పటి ఇంజినీరింగ్ టెక్నాలజీ, సంస్కృతి, కళలు, చరిత్రపై అవగాహన కల్పించనున్నారు. యునెస్కో గుర్తింపు పొందిన కట్టడాలపై ఐదేళ్ల పాటు వలంటీర్స్‌కు శిక్షణ ఇచ్చి, వారితో ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయనున్నారు.

### ఎలా సెలక్ట్ చేశారంటే..?

చరిత్ర, కళలు, పురావస్తు, ఆర్కి టెక్చర్, సివిల్, ఇంజినీరింగ్ రంగాల్లో అవగాహన ఉన్న దేశ, విదేశాల్లోని 18 నుంచి 35 సంవత్సరాల యువతీయువకుల నుంచి ఎంట్రీలను ఆహ్వానించగా 260 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి నుంచి 40 మందిని సెలక్ట్ చేసి శిక్షణ ఇవ్వనున్నారు.

### హాజరు కానున్న ఐకోమస్ ప్రతినిధి వాసుపోశ్యానంద

వలంటీర్ శిక్షణ కార్యక్రమానికి ఐకోమస్ ప్రతినిధి వాసుపోశ్యానంద హాజరయ్యే అవకాశం ఉంది. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆయనను ఆహ్వానించగా, థాయ్‌లాండ్ ప్రభుత్వ అనుమతి రాగానే వస్తానని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం రానున్నారు.

### కార్యక్రమ వివరాలు..

నేడు ప్రారంభోత్సవంతో పాటు పరిచయ కార్యక్రమం ఉంటుంది. రెండో రోజు నుంచి వరుసగా బయో ఇంజినీరింగ్, కాకతీయుల కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, రామప్ప చరిత్ర, సంస్కృతి, ఆంత్రోపాలజీ, పురాతన కట్టాడాలకు ఎంచుకున్న మెటీరియల్స్, దేవాలయాలు, కల్చరల్ టూరిజం, కాకతీయుల కట్టడాల ఆర్కిటెక్చర్, కల్చరల్ లాండ్‌స్కేప్స్, వారసత్వ కట్టడాల సివిల్ ఇంజినీరింగ్, రామప్పలోని సంప్రదాయ నృత్యంపై అవగాహన కల్పిస్తారు. వేయిస్తంభాల గుడి సందర్శన ఉంటుంది. కాకతీయుల కట్టడాల ఏరియల్ వ్యూ, పునర్నిర్మాణం, రామప్ప ఆలయం యునెస్కో గుర్తింపులో టూరిజం శాఖ పాత్రపై చర్చిస్తారు. కొమ్ము నృత్యాన్ని ప్రదర్శిస్తారు. వరంగల్ కోట స్టూడియో ప్రాజెక్ట్, కాకతీయుల కట్టడాల సర్వేక్షణ(కన్జర్వేషన్), కంబోడియాలోని ప్రపంచ వారసత్వ కట్టడాల మేనెజ్‌మెంట్ కన్సర్వేషన్, పాండవుల గుట్ట, కోటగుళ్ల సందర్శన కార్యక్రమాలు ఉంటాయి. తెలంగాణలోని సరస్సులు, మెట్లబావుల సాధికారత, రిమోట్ సెన్సింగ్ టెక్నిక్స్ హెరిటేజ్ కన్జర్వేషన్, వారసత్వ కట్టడాల అభివృద్ధి, మరమ్మతులపై బిల్డింగ్ కెపాసిటీ, సిస్టమిక్ అప్రోచ్ ఇన్ కన్జర్వేషన్, ప్రిసర్వేషన్, పాలంపేట స్పెషల్ డెవలప్‌మెంట్ అథారిటీ, కాకతీయుల గొలుసుకట్టు చెరువుల గురించి అవగాహన కల్పిస్తారు. లక్నవరం సందర్శనతో పాటు భారతీయ నృత్యాల చరిత్ర, రిసెర్చ్, నృత్య ప్రదర్శన, రక్షిత కట్టడాల ఫొటోగ్రఫీ నిర్వహిస్తారు. రామప్ప ప్రపంచ వారసత్వ హోదాలో ఐకోమస్ పాత్ర, జియో మార్ఫిక్ స్ట్రక్చర్, హెరిటేజ్, రామప్ప ప్రపంచ వారసత్వ భారత పురావస్తు శాఖ డైరెక్షన్, పన్నెండో రోజు ముగింపు కార్యక్రమం ఉండనుంది.



### లాభాలు

వారసత్వ కట్టడాలపై క్వొటెంట్ అభివృద్ధి, హెరిటేజ్ ఎక్స్‌పర్ట్‌తో ముఖాముఖి, అంతర్జాతీయ సర్టిఫికెట్, గ్లోబల్ పార్టిసిపెంట్స్‌తో పనిచేయవచ్చు, మన సంస్కృతి, వారసత్వ కట్టడాలు, ఆర్కిటెక్చర్‌పై వివరణ, మిగతా ప్రపంచ వారసత్వ కట్టాడాల ప్రత్యేకతలపై వివరించనున్నారు.